www.facebook.com/newspagelive

follow me..

Postal Regd.No: HNK-41/2015-17

RNI No: TELTEL/2015/64131

శుక్రవారం 07 ఆగస్టు2026

www.newspage.co.in
newspagelive@gmail.com

ఏ పార్టీకి అనుబంధం కాని స్వతంత్ర పత్రిక..

# న్యూస్ పేజ్

NEWSPAGE Telugu Daily, Published from WARANGAL

సంపుటి: 11 సంచిక: 326 ఎడిటర్: కందికొండ రాజ్‌కుమార్ MBA., MCJ వెల: రూ. 3/-

Warangal, Hyderabad, Karimnagar, Khammam, Nalgonda, Nizambad, Medak, Adilabad, Mahaboobnagar, Amaravathi, Vishakapatnam, Thirupathi, Vijayanagaram, East Godavari



RK PRINT'S

మా వద్ద అన్ని రకాల తెలుగు దిన పత్రికలు, వార, పక్ష, మాస పత్రికలు డిజైన్ చేయబడును. మరియు ప్రింటింగ్ సర్వీస్ చేయబడును.

వివరాలకు సంప్రదించండి :

9392933338


## సైబర్ నేరాల నియంత్రణలో తెలంగాణ నంబర్ వన్

పీఎంవో సమీక్షలో వెల్లడి



హైదరాబాద్ బ్యూరో, న్యూస్‌పేజ్ : సైబర్ నేరాల నియంత్రణలో తెలంగాణ రాష్ట్రం దేశంలోనే అగ్రస్థానంలో నిలి చింది. ప్రధానమంత్రి కార్యాలయం (పీఎంవో) 'ప్రగతి' సమీక్షలో భాగంగా దేశవ్యాప్తంగా నిర్వహించిన మూల్యాంకనంలో ఈ విషయం వెల్లడైంది. కేంద్ర హోం మంత్రిత్వ శాఖ దేశంలోని అన్ని రాష్ట్రాల సైబర్ సెక్యూరిటీ బ్యూరోల పనితీరును తొమ్మిది కీలక పారామితుల ఆధారంగా విశ్లేషించి ఈ ర్యాంకును ఖరారు చేసింది. స్టేట్ సైబర్ క్రైమ్ కోఆర్డినేషన్ సెంటర్ ఏర్పాటు, ఇ-జీరో ఎఫ్ఐఆర్ అమలు, గ్రీవెన్స్ రిడ్రెస్సల్ మాడ్యూల్, బాధితులకు తిరిగి నగదు ఇప్పించేందుకు మనీ రిస్టోరేషన్ మాడ్యూల్ వినియోగం, సహ్యోగ్-సమన్వయ పోర్టల్ల వాడకం, సైబర్ క్రైమ్ హాట్‌స్పాట్‌ల పర్యవేక్షణ,

- కొనసాగింపు 2లో..



# యూపీఐ చార్జీలకు లోక్‌సభ గ్రీన్‌సిగ్నల్!

డిజిటల్ చెల్లింపులకు సంబంధించి కీలక మార్పులకు లోక్‌సభ ఆమోదం తెలిపింది. యూపీఐ లావాదేవీలపై ఛార్జీలు విధించే అవకాశానికి మార్గం సుగమం చేసే 'పేమెంట్ అండ్ సెటిల్‌మెంట్ సిస్టమ్స్ (సవరణ) బిల్లు-2026'ను లోక్‌సభ గురువారం మూజువాణి ఓటుతో ఆమోదించింది. ఎలాంటి చర్చ లేకుండానే బిల్లు పాస్ అయింది.

- యూపీఐ సవరణ బిల్లుకు లోక్‌సభ ఆమోదం
- వాయిస్ ఓటుతో చర్చ లేకుండానే బిల్లు పాస్
- యూపీఐపై ఛార్జీలకు చట్టపరమైన మార్గం
- ఎండీఆర్ మినహాయింపు నిబంధన తొలగింపు
- పెద్ద వ్యాపారులకే ఛార్జీలు వర్తించే అవకాశం
- సాధారణ వినియోగదారులకు ప్రభావం ఉండదని సంకేతాలు

హైదరాబాద్ బ్యూరో, న్యూస్‌పేజ్ :

డిజిటల్ చెల్లింపులకు సంబంధించి కీలక మార్పులకు లోక్‌సభ ఆమోదం తెలిపింది. యూపీఐ లావాదేవీలపై ఛార్జీలు విధించే అవకాశానికి మార్గం సుగమం చేసే 'పేమెంట్ అండ్ సెటిల్‌మెంట్ సిస్టమ్స్ (సవరణ) బిల్లు-2026'ను లోక్‌సభ గురువారం మూజువాణి ఓటుతో ఆమోదించింది. ఎలాంటి చర్చ లేకుండానే బిల్లు పాస్ అయింది. ప్రస్తుతం యూపీఐ సహా కొన్ని డిజిటల్ చెల్లింపులపై బ్యాంకులు, చెల్లింపు సేవల సంస్థలు మర్చంట్ డిస్కౌంట్ రేటు (ఎండీఆర్) వసూలు చేయకుండా చట్టపరమైన నిబంధన ఉంది. తాజా సవరణతో ఆ నిబంధన తొలగనుంది. దీంతో భవిష్యత్‌లో బ్యాంకులు, ఫిన్‌టెక్ సంస్థలు యూపీఐ లావాదేవీలపై ఛార్జీలు విధించే అవకాశం ఏర్పడింది. ప్రస్తుతం ఆర్‌టీజీఎస్, నెఫ్ట్ లావాదేవీలపై సేవా రుసుములు అమల్లో ఉండగా, యూపీఐకి మాత్రం మినహాయింపు ఉంది. కొత్త బిల్లుతో ఆ పరిస్థితి మారనుంది.

- కొనసాగింపు 2లో..

## మళ్లీ పెరిగిన బంగారం ధర

మూడురోజుల్లో రూ.6,000 పెరుగుదల!

వరుసగా మూడో రోజూ పెరిగిన బంగారం, వెండి ధరలు




హైదరాబాద్ బ్యూరో, న్యూస్‌పేజ్ : బులియన్ మార్కెట్‌లో బంగారం, వెండి ధరల జోరు కొనసాగుతోంది. వరుసగా మూడో రోజైన గురువారం కూడా ఈ విలువైన లోహాల ధరలు భారీగా పెరిగాయి. అంతర్జాతీయంగా డాలర్ విలువ బలహీనపడటం, అమెరికా ట్రెజరీ ఈల్డ్స్ తగ్గడం మరియు హర్మూజ్ జల సంధిని పునఃప్రారంభించే అంశంపై సానుకూల సంకేతాలు వెలువడటం వంటి పరిణామాలు పసిడి ధరలకు ఊతమిచ్చాయి. హైదరాబాద్ బులియన్ మార్కెట్‌లో పన్నులతో కలిపి 10 గ్రాముల స్వచ్ఛమైన బంగారం (24 క్యారెట్లు) ధర రూ. 1.52 లక్షలు పలుకగా, కిలో వెండి ధర రూ. 2.31 లక్షలుగా నమోదైంది. ఇండియా బులియన్ అండ్ జువెలర్స్ అసోసియేషన్ గణాంకాల ప్రకారం, 24క్యారెట్ల బంగారం ధర రూ. 2,735పెరిగి రూ. 1.48 లక్షలకు చేరింది.

- కొనసాగింపు 2లో..

## డీప్‌ఫేక్‌లపై కేంద్రం ఉక్కుపాదం..

3 గంటల్లో తొలగించాల్సిందే

- డీప్‌ఫేక్‌లపై కేంద్రం కఠిన నిబంధనలు
- సున్నితమైన ఫిర్యాదుల పరిష్కారానికి 2 గంటలే
- ఏఐ కంటెంట్‌కు గుర్తింపు వివరాలు తప్పనిసరి
- ఆటోమేటెడ్ వ్యవస్థలతో పర్యవేక్షణ
- డీప్‌ఫేక్ గుర్తింపునకు ఐఐటీల సాంకేతికత
- ఫిర్యాదుల కోసం అప్పీల్ వ్యవస్థ, 'సహయోగ్' పోర్టల్



హైదరాబాద్ బ్యూరో, ఆగస్టు 06(న్యూస్‌పేజ్): సోషల్ మీడియాలో కృత్రిమ మేధ (ఏఐ) సాయంతో రూపొందుతున్న డీప్‌ఫేక్ వీడియోలు, ఆడియోలు, ఫొటోలకు అడ్డుకట్ట వేసేందుకు కేంద్ర ప్రభుత్వం నిబంధనలను మరింత కఠినతరం చేసింది. అక్రమ కంటెంట్‌పై ఫిర్యాదు అందిన మూడు గంటల్లోనే తొలగించాలని మధ్యవర్తి

- కొనసాగింపు 2లో..

# తెలంగాణ ప్రజలకు శుభవార్త

ఆగస్ట్ 15న స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ..




2

కాంగ్రెస్ ప్రభుత్వం పేద,మధ్యతరగతి ప్రజల కు శుభవార్త చెప్పింది. ప్రజలకు త్వరలోనే స్మార్ట్ రేషన్ కార్డులు ఇస్తామని సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం ప్రకటన చేసింది. ఆగస్ట్ 15న స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా ప్రజలకు కొత్త పీడీఎస్ స్మార్ట్ రేషన్ కార్డులు పంపిణీ ప్రారంభించనున్నారు. ఇందుకు సంబంధించి అధికారులు ఇప్పటికే ఏర్పాట్లు చేశారు.

కాంగ్రెస్ ప్రభుత్వం పేద,మధ్యతరగతి ప్రజలకు శుభవార్త చెప్పింది. ప్రజలకు త్వరలోనే స్మార్ట్ రేషన్ కార్డులు ఇస్తామని సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం ప్రకటన చేసింది. ఆగస్ట్ 15న స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా ప్రజలకు కొత్త పీడీఎస్ స్మార్ట్ రేషన్‌కార్డులు పంపిణీ ప్రారంభించనున్నారు. ఇందుకు సంబంధించి అధికారులు ఇప్పటికే ఏర్పాట్లు చేశారు. సీఎం రేవంత్ రెడ్డి సంగారెడ్డి జిల్లా కేంద్రంగా కొత్త రేషన్ కార్డుల పంపిణీని ప్రారంభించనున్నారు. ఆ తరువాత రాష్ట్రంలోని అన్ని అసెంబ్లీ నియోజకవర్గాల్లో ఏకకాలంలో కొత్త రేషన్ కార్డుల పంపిణీ నిర్వహిస్తామని సివిల్ సప్లై అధికారులు తెలిపారు. 119అసెంబ్లీ నియోజకవర్గాల్లో ఏకకాలంలో స్మార్ట్ రేషన్ కార్డులు పంపిణీ చేయనున్నారు. ప్రస్తుతం రేషన్ కార్డులు ఉన్నవారికే స్మార్ట్ రేషన్ కార్డులు ఇవ్వడంతో పాటు కొత్తగా దరఖాస్తు చేసు కున్న వారికి కూడా రేషన్ కార్డులు ఇవ్వనున్నారు. కొత్త స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ తేదీ ఫిక్స్ కావడంతో అధికారులకు ప్రభు త్వం కీలక ఆదేశాలు జారీ చేసింది.

## పథకానికి కేంద్ర క్యాబినెట్ ఆమోదం



హైదరాబాద్ బ్యూరో, ఆగస్టు 06(న్యూస్‌పేజ్): వ్యవసాయ అవశేషాలు, పశువుల వ్యర్థాలతో అదనపు ఆదాయం పొందేలా రైతులకు కేంద్ర ప్రభుత్వం మరో కీలక అవకాశం కల్పించింది. బయోగ్యాస్ రంగాన్ని బలోపేతం చేయడమే లక్ష్యంగా రూ. 23,731 కోట్ల వ్యయంతో 'గోబర్ధన్' జాతీయ సర్క్యులర్ బయోఎనర్జీ పథకానికి కేంద్ర క్యాబినెట్ గురువారం ఆమోదం తెలిపింది. 2026-27 నుంచి 2035-36 వరకు ఈ పథకాన్ని అమలు చేయనున్నారు. దేశీయంగా 'కంప్రెస్డ్ బయోగ్యాస్' (సీబీజీ) ఉత్పత్తిని దాదాపు పది రెట్లు పెంచడమే ప్రధాన లక్ష్యంగా కేంద్రం నిర్ణయించింది. రైతుల నుంచి సేకరించే పశువుల పేడ, వ్యవసాయ వ్యర్థాలకు డిమాండ్ పెరగడంతో పాటు గ్రామీణ ప్రాంతాల్లో ఉపాధి అవకాశాలు కూడా విస్తరించనున్నాయి. సీబీజీ ఉత్పత్తిదారులకు స్థిరమైన మార్కెట్ కల్పించేందుకు

- కొనసాగింపు 2లో..




## యూపీఐపై ఛార్జీలకు లోక్‌సభ గ్రీన్ సిగ్నల్..

- మొదటిపేజీ కొనసాగింపు..

అయితే ఈ ఛార్జీలు సాధారణ వినియోగదారులపై కాదు. నిర్దిష్ట పరిమితికి మించిన యూపీఐ లావాదేవీలు చేసే పెద్ద వ్యాపారులు, వ్యాపార సంస్థలకే వర్తించే అవకాశం ఉందని సమాచారం. డిజిటల్ చెల్లింపు వ్యవస్థను నిర్వహిస్తున్న బ్యాంకులు, చెల్లింపు సేవల సంస్థలు, మౌలిక సదుపాయాల సంస్థలకు ఆదాయం సమకూర్చడమే ఈ మార్పుల ప్రధాన ఉద్దేశంగా తెలుస్తోంది. ఛార్జీల శాతం, ఏ స్థాయి లావాదేవీలకు వర్తిస్తాయనే అంశాలపై కేంద్ర ప్రభుత్వం, నియంత్రణ సంస్థలు తర్వాత స్పష్టత ఇవ్వనున్నాయి.

## పథకానికి కేంద్ర క్యాబినెట్ ఆమోదం

- మొదటిపేజీ కొనసాగింపు..

ప్రత్యేక కొనుగోలు విధానాన్ని కేంద్రం తీసుకొచ్చింది. అలాగే సీబీజీకి ప్రతి ఎంఎంబీటీయూకు రూ.2,110 చొప్పున ప్రభుత్వం మద్దతు ధర నిర్ణయించింది. దీనివల్ల ఉత్పత్తిదారులకు దీర్ఘకాలిక ఆదాయ భరోసా లభించనుంది. కొత్తగా ఏర్పాటు చేసే సీబీజీ ప్లాంట్లకు రోజుకు ఒక టన్ను ఉత్పత్తి సామర్థ్యానికి గరిష్ఠంగా రూ.2 కోట్ల వరకు మూలధన సాయం అందించనున్నారు. ఇప్పటికే ఉన్న ప్లాంట్ల విస్తరణకు కూడా ఈ సాయం వర్తిస్తుంది. ముడి పదార్థాల సేకరణ, సేంద్రియ ఎరువుల తయారీ, విలువ ఆధారిత ఉత్పత్తుల అభివృద్ధికి కూడా ప్రోత్సాహం లభించనుంది. సీబీజీ ప్లాంట్లను గ్యాస్ పైప్‌లైన్లతో అనుసంధానించేందుకు అవసరమైన మౌలిక వసతులకు మద్దతు ఇవ్వనున్నారు. ఎంఎస్‌ఎంఈ ఆధారిత ప్రాజెక్టులకు రుణ హామీ పథకం కూడా అమలు చేయనున్నారు. దీంతో పెట్టుబడులు పెరిగి గ్రామీణ ఆర్థిక వ్యవస్థకు ఊతం లభిస్తుందని కేంద్రం భావిస్తోంది.

## నారాయణపేటలో తరగతి గదిలోనే కాటేసిన పాము..

ఆగస్టు 06(న్యూస్‌పేజ్): తెలంగాణలోని నారాయణపేట జిల్లాలో తీవ్ర విషాదకర ఘటన చోటుచేసుకుంది. ఓ ప్రభుత్వ పాఠశాలలోని తరగతి గదిలోనే విద్యార్థి పాముకాటుకు గురై ప్రాణాలు కోల్పోవడం స్థానికంగా కలకలం రేపింది. ఈ ఘటనతో ఆ గ్రామంలో విషాదఛాయలు అలముకున్నాయి. ఏక్లాస్‌పూర్ గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలలో..

# తెలంగాణ ప్రజలకు శుభవార్త

**ఆగస్ట్ 15న స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ..**




*కాంగ్రెస్ ప్రభుత్వం పేద,మధ్యతరగతి ప్రజల కు శుభవార్త చెప్పింది. ప్రజలకు త్వరలోనే స్మార్ట్ రేషన్ కార్డులు ఇస్తామని సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం ప్రకటన చేసింది. ఆగస్ట్ 15న స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా ప్రజలకు కొత్త పీడీఎస్ స్మార్ట్ రేషన్ కార్డులు పంపిణీ ప్రారంభించనున్నారు. ఇందుకు సంబంధించి అధికారులు ఇప్పటికే ఏర్పాట్లు చేశారు.*

హైదరాబాద్, ఆగస్టు 06(న్యూస్‌పేజ్): కాంగ్రెస్ ప్రభుత్వం పేద,మధ్యతరగతి ప్రజలకు శుభవార్త చెప్పింది. ప్రజలకు త్వరలోనే స్మార్ట్ రేషన్ కార్డులు ఇస్తామని సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం ప్రకటన చేసింది.ఆగస్ట్ 15న స్వాతంత్ర దినోత్స వం సందర్భంగా ప్రజలకు కొత్త పీడీఎస్ స్మార్ట్ రేషన్‌కార్డులు పంపిణీ ప్రారంభించనున్నారు.ఇందుకు సంబంధించి అధికారులు ఇప్పటికే ఏర్పాట్లు చేశారు. సీఎం రేవంత్ రెడ్డి సంగారెడ్డి జిల్లా కేంద్రంగా కొత్త రేషన్ కార్డుల పంపిణీని ప్రారంభించనున్నారు. ఆ తరువాత రాష్ట్రంలోని అన్ని అసెంబ్లీ నియోజకవర్గాల్లో ఏకకాలంలో కొత్త రేషన్ కార్డుల పంపిణీ నిర్వహిస్తామని సివిల్ సప్లై అధికారులు తెలిపారు. 119అసెంబ్లీ నియోజకవర్గాల్లో ఏకకాలంలో స్మార్ట్ రేషన్ కార్డులు పంపిణీ చేయనున్నారు. ప్రస్తుతం రేషన్ కార్డులు ఉన్నవారికే స్మార్ట్ రేషన్ కార్డులు ఇవ్వడంతో పాటు కొత్తగా దరఖాస్తు చేసు కున్న వారికి కూడా రేషన్ కార్డులు ఇవ్వనున్నారు. కొత్త స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ తేదీ ఫిక్స్ కావడంతో అధికారులకు ప్రభు త్వం కీలక ఆదేశాలు జారీ చేసింది. అర్హులైన ప్రతి ఒక్కరికీ కార్డు అందేలా తుదిలబ్ధిదారుల జాబితాల ధృవీకరణను త్వరితగతిన పూర్తి చేయాలని స్పష్టం చేసింది. స్మార్ట్ రేషన్ కార్డుల ప్రిటింగ్ నుంచి జిల్లాలకు చేరే వరకు సురక్షితమైన రవాణా నిర్వహణపై పౌరసరఫరాల శాఖ అధికారులు కసరత్తు చేస్తున్నారు. జిల్లా కలెక్టర్లు స్థానిక ప్రజాప్రతినిధులను సమన్వయం చేసుకొని కొత్త రేషన్ కార్డుల పంపిణీ చేయనున్నారు. ఈ విడతలో రాష్ట్రవ్యాప్తంగా వ్యాప్తంగా దాదాపు 1.05కోట్ల కుటుంబాలకు లామినేటెడ్ (పీవీసీ) రూపంలో రూపొందించిన కొత్త రేషన్ కార్డులను ఇవ్వనున్నారు. ఈ స్మార్ట్ రేషన్ కార్డు వాటర్‌ప్రూఫ్ సౌకర్యంతో, క్రెడిట్‌కార్డు పరిమాణంలో ఉంటుంది. ఈ స్మార్ట్ కార్డుల్లో క్యూఆర్ కోడ్‌తో పాటు ఆధునిక భద్రతా ఫీచర్లను కూడా పొందుపరిచినట్లు అధికారులు తెలిపారు. అంతేకాకుండా, కొత్త రేషన్ కార్డుల పంపిణీ పూర్తైన అనంతరం జిల్లా వారీగా సమగ్ర నివేదికలను సిద్ధం చేసి ప్రభుత్వానికి సమర్పించాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇప్పటికే ఉన్నతాధికారులను ఆదేశించారు. కాగా ప్రస్తుతం రేషన్ కార్డు దారులకు మూడు నెలల బియ్యం ఇస్తున్నారు.ఆగస్ట్, సెప్టెంబర్, అక్టోబర్ నెలకు సంబంధించి బియ్యం ఇస్తున్నారు. ఆగస్ట్ 31 వరకు బియ్యం పంపిణీ కొన సాగుతుంది.

## రాహుల్ గాంధీకి కేంద్ర మంత్రి ఫోన్.. డీలిమిటేషన్ బిల్లుకు మద్దతివ్వాలని విన్నపం



హైదరాబాద్ బ్యూరో, న్యూస్‌పేజ్ : మహిళా రిజర్వేషన్ల అమలుకు మార్గం సుగమం చేయాలనే లక్ష్యంతో కేంద్ర ప్రభుత్వం ప్రతిపక్షాల మద్దతు కూడగట్టే ప్రయత్నాలు ముమ్మరం చేసింది. ఇందులో భాగంగా పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి కిరణ్ రిజిజు.. లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీకి ఫోన్ చేసి నియోజకవర్గాల పునర్విభజన బిల్లుకు మద్దతు ఇవ్వాలని కోరినట్లు సమాచారం. పార్లమెంట్ వర్షాకాల సమావేశాల సందర్భంగా ఈ అంశంపై రాహుల్ గాంధీతో రిజిజు మాట్లాడటం ఇది మూడోసారి అని తెలుస్తోంది. బిల్లుకు ప్రతిపక్షం సహకరిస్తే మహిళా రిజర్వేషన్ల అమలు వేగవంతమవుతుందని ఆయన వివరించినట్లు సమాచారం. లేదంటే మహిళల్లో అసంతృప్తి పెరిగే అవకాశం ఉందని కూడా రిజిజు చెప్పినట్లు తెలుస్తోంది. అయితే ఈ అంశంపై రాహుల్ గాంధీ ఎలాంటి స్పష్టమైన హామీ ఇవ్వలేదని సమాచారం. ముందుగా కాంగ్రెస్ మిత్రపక్షాలు, ఇండియా కూటమి భాగస్వాములతో చర్చించి తర్వాత పార్టీ వైఖరిని వెల్లడిస్తామని రిజిజుకు చెప్పినట్లు తెలిసింది. అయితే డీలిమిటేషన్ బిల్లుపై కాంగ్రెస్ వైఖరిలో ఎలాంటి మార్పు లేదని ఆ పార్టీ ఎంపీ కే.సి. వేణుగోపాల్ బుధవారం స్పష్టం చేశారు. గత పార్లమెంట్ సమావేశాల్లో తీసుకున్న నిర్ణయానికే కట్టుబడి ఉన్నామని చెప్పారు. బడ్జెట్ సమావేశాల సమయంలో ప్రవేశపెట్టిన రాజ్యాంగ సవరణ బిల్లు లోక్‌సభలో ఆమోదం పొందలేదు. మహిళా రిజర్వేషన్ల పేరుతో దేశ రాజకీయ, జనాభా సమీకరణాలను మార్చే ప్రయత్నం జరుగుతోందనే ఆందోళనతోనే బిల్లును వ్యతిరేకించినట్లు కాంగ్రెస్ గతంలో తెలిపింది. అయితే ప్రస్తుతం ఉన్న లోక్‌సభ స్థానాల పరిధిలోనే మహిళా రిజర్వేషన్లు అమలు చేస్తే మద్దతు ఇస్తామని కాంగ్రెస్ ఇప్పటికే స్పష్టం చేసింది.

## డీప్‌ఫేక్‌లపై కేంద్రం ఉక్కుపాదం..

- మొదటిపేజీ కొనసాగింపు..

వేదికలకు (ఇంటర్మీడియరీలు) ఆదేశాలు జారీ చేసింది. గతంలో ఈ గడువు 36 గంటలు ఉండేది. లోక్‌సభలో కేంద్ర ఎలక్ట్రానిక్స్, ఐటీ శాఖ సహాయ మంత్రి జితిన్ ప్రసాద ఈ వివరాలు వెల్లడించారు. డీప్‌ఫేక్‌లు, ఏఐతో రూపొందించిన తప్పుడు సమాచారం పెరుగుతున్న నేపథ్యంలో ఐటీ నిబంధనలను బలోపేతం చేసినట్లు చెప్పారు. నగ్న చిత్రాలు, వ్యక్తుల వేషధారణను అనుకరించడం, అశ్లీల కంటెంట్ వంటి సున్నితమైన అంశాలపై వచ్చే ఫిర్యాదులను ఇకపై రెండు గంటల్లోనే పరిష్కరించాలని స్పష్టం చేశారు. గతంలో ఇందుకు 24 గంటల గడువు ఉండేది. ఏఐతో రూపొందించిన కంటెంట్‌కు స్పష్టమైన గుర్తింపు, సోర్స్ వివరాలు తప్పనిసరిగా ఉండేలా చర్యలు తీసుకోవాలని సోషల్ మీడియా వేదికలను కేంద్రం ఆదేశించింది. దీంతో వినియోగదారులు అది నిజమైనదా, కృత్రిమంగా రూపొందించిందా అనేది సులభంగా గుర్తించే అవకాశం ఉంటుంది. చట్టాలను ఉల్లంఘించే డీప్‌ఫేక్ కంటెంట్ తయారీ, ప్రచారాన్ని అడ్డుకునేందుకు ఆటోమేటెడ్ సాంకేతిక వ్యవస్థలను వినియోగించాలని కూడా సూచించింది. బాలల లైంగిక దోపిడీ, అనుమతి లేకుండా వ్యక్తిగత చిత్రాల ప్రచారం, వేషధారణ మోసాల వంటి కంటెంట్‌పై వెంటనే చర్యలు తీసుకోవాలని స్పష్టం చేసింది. డీప్‌ఫేక్‌లను గుర్తించేందుకు ఐఐటీ జోధ్‌పూర్, ఐఐటీ మద్రాస్, ఐఐటీ ఖరగ్‌పూర్ అభివృద్ధి చేసిన ప్రత్యేక వ్యవస్థలను కూడా కేంద్రం ప్రస్తావించింది. అలాగే ఫిర్యాదుల పరిష్కారం కోసం గ్రీవెన్స్ అధికారుల నియామకం, కేంద్ర స్థాయిలో అప్పీల్ వ్యవస్థ,'సహయోగ్' పోర్టల్‌ను కూడా అందుబాటులో ఉంచినట్లు తెలిపింది.

## ప్రభుత్వ భూముల ఆక్రమణలపై ఉక్కుపాదం ఆక్రమణదారుల వెన్నులో వణుకు పుట్టేలా చర్యలు

**ఎమ్మెల్యే పంచకర్ల రమేష్ బాబు**

విశాఖపట్నం బ్యూరో
ఆగస్టు 6 న్యూస్ పేజ్



పెందుర్తి: పెందుర్తి నియోజకవర్గంలో ప్రభుత్వ భూముల ఆక్రమణలను ఏమాత్రం సహించబోమని, ఆక్రమణదారుల వెన్నులో వణుకు పుట్టేలా రెవెన్యూ, పోలీసు శాఖలు సమన్వయంతో పనిచేయాలని ఎమ్మెల్యే పంచకర్ల రమేష్ బాబు అధికారులను ఆదేశించారు. జీవీఎంసీ 94వ వార్డు వెంకటసాయి నగర్ లోని సర్వే నంబర్ 75 ప్రభుత్వ భూమిపై ఆక్రమణలు జరుగుతున్నాయంటూ మీడియాలో వచ్చిన కథనాలపై స్పందించిన ఎమ్మెల్యే, గురువారం సుజాతనగర్ క్యాంపు కార్యాలయం నుంచి తహసీల్దార్ వెంకట అప్పారావుకు ఫోన్ చేసి పూర్తి వివరాలు తెలుసుకున్నారు. సాయంత్రంలోగా సమగ్ర నివేదిక అందజేయాలని ఆదేశించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, ప్రభుత్వ భూములకు తాను కాపలాదారుగా ఉంటానని, తన పదవీకాలంలో ఒక్క అంగుళం ప్రభుత్వ భూమి కూడా ఆక్రమణకు గురికాకుండా చర్యలు తీసుకుంటానని స్పష్టం చేశారు. ప్రభుత్వ భూముల పరిరక్షణలో రాజకీయాలకు అతీతంగా అధికారులు కఠినంగా వ్యవహరించాలని సూచించారు. ఆక్రమణలకు సంబంధించిన సమాచారం అందిన వెంటనే స్పందించి అక్రమ నిర్మాణాలను అడ్డుకుంటామని తెలిపారు. కూటమి నాయకులపై వస్తున్న ఆరోపణలు బాధ కలిగిస్తున్నాయని,ఎవరూ ప్రభుత్వానికి చెడ్డపేరు తీసుకువచ్చేలా వ్యవహరించవద్దని, ప్రజా ప్రతినిధులు, కూటమి నాయకులు బాధ్యతాయుతంగా వ్యవహ రించాలని ఎమ్మెల్యే పంచకర్ల రమేష్ బాబు పిలుపునిచ్చారు.

## 10 ఏళ్ల అసమర్థ పాలన కప్పిపుచ్చుకోవడానికే ఎమ్మెల్యే డ్రామాలు

బాలానగర్(మేడ్చల్),
ఆగస్టు 6(న్యూస్ పేజ్):



గత 10 ఏళ్లు అధికారంలో ఉన్న బిఆర్ఎస్ పార్టీ చెందిన కూకట్ పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు ఖైతలాపూర్ డబుల్ బెడ్ రూం కేటాయింపులపై ఇప్పుడు రాద్ధాంతం చేయడం విడ్డూరంగా ఉందని, కూకట్ పల్లి నియోజకవర్గానికి కేవలం వందల సంఖ్యలోనే డబుల్ బెడ్ రూం ఇళ్లు మంజూరు చేయించుకో గలిగారు అని మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి మదన్ మోహన్ తీవ్రంగా విమర్శించారు. అదే సమయంలో పక్కనున్న కుత్బుల్లాపూర్, మల్కాజ్గిరి, ఉప్పల్ ఎమ్మెల్యేలు వేలసంఖ్యలో డబుల్ బెడ్ రూం ఇళ్లు తెచ్చుకున్నారు. ఇది ముమ్మాటికి మీ అసమర్థత వలనే కదా! అప్పుడు నిద్ర మత్తులో ఉన్నారా? గతంలో నిరుపేదలకు అబద్ధపు డబుల్ బెడ్ రూం హామీ ఇచ్చి, ఆశ పెట్టి, ఓట్లు దండుకొని రెండు సార్లు అధికారంలో ఉన్నప్పుడు గుర్తుకు రాలేదా? ఇప్పుడు మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికలు దగ్గరకు వచ్చేసరికి పేదల మీద ప్రేమ నటిస్తూ, మొసలి కన్నీరు కారుస్తున్నారు. ఖైతలాపూర్ డబుల్ బెడ్ రూంల లో ఒక ఖమ్మం జిల్లా లబ్దిదారుడు ఉన్నాడనీ..అంబేద్కర్ రాజ్యాంగాన్ని, సమానత్వాన్ని ప్రశ్నిస్తున్నారు. అర్హత ఉంటే ఏ జిల్లా వారికైనా ఇల్లు ఇచ్చే హక్కుఉంది.గతంలో బి.ఆర్.యస్. హయాంలో డబుల్ బెడ్ రూం ల కేటాయింపులో ఇతర రాష్ట్రాల చెందిన వారికి డబుల్ బెడ్ రూం లు కేటాయింపులు చేసిన సంగతి మరిచి పోయారా? అప్పుడు తెలంగాణ రాష్ట్ర గూడు లేని నిరుపేద ప్రజలు గుర్తుకు రాలేదా?కూకట్ పల్లి ప్రజలు అన్నీ గమనిస్తున్నారు.10 ఏళ్లలో చేయని అభివృద్ధిని ఇప్పుడు విమర్శలతో కప్పిపుచ్చాలని చూస్తున్నారు. ప్రజలు తగిన సమాధానం ఇవ్వడానికి సిద్ధంగా ఉన్నారు. వచ్చే ఎన్నికల్లో కృష్ణారావును మాజీ ఎమ్మెల్యేను చేయడానికి సిద్ధంగా ఉన్నారు. మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కాంగ్రెస్ పార్టీ ఈ ద్వంద్వ వైఖరిని, అసత్య ప్రచారాన్ని తీవ్రంగా ఖండిస్తుంది. కాంగ్రెస్ ప్రభుత్వం అర్హులైన ప్రతి పేద వారికి ఇందిరమ్మ ఇళ్లు ఇచ్చి తీరుతుంది.

## సైబర్ నేరాల నియంత్రణలో తెలంగాణ..

- మొదటిపేజీ కొనసాగింపు..

సామర్థ్య పెంపుదల వంటి కార్య క్రమాల్లో కనబరిచిన అత్యుత్తమ పనితీరు ఆధారంగా తెలంగాణ ఈ ప్రథమ స్థానాన్ని కైవసం చేసుకుంది. దేశంలోనే తొలిసారిగా S4C కేంద్రాన్ని ఏర్పాటు చేయడంతో పాటు, ఇండియన్ సైబర్ క్రైమ్ కోఆర్డినేషన్ సెంటర్ పరిధిలోని కేంద్ర వేదికలను అత్యంత సమర్థవంతంగా వినియోగించు కుంటున్నందుకు తెలంగాణ సైబర్ సెక్యూరిటీ బ్యూరో ప్రత్యేక ప్రశంసలు అందుకుంది. ప్రజలు ఎలాంటి సైబర్ మోసానికి గురైనా వెంటనే 1930 నంబర్‌కు డయల్ చేయాలని లేదా నేషనల్ సైబర్ క్రైమ్ రిపోర్టింగ్ పోర్టల్‌లో ఫిర్యాదు చేయాలని టీజీసీఎస్‌బీ సూచించింది. ఫిర్యాదుల పరిష్కారం, నష్టపోయిన డబ్బును తిరిగి పొందడంలో బాధితులకు సహాయం చేసేందుకు ప్రత్యేకంగా 87126 65600 అనే హెల్ప్‌లైన్ నంబర్‌ను కూడా అందుబాటులోకి తెచ్చినట్లు వెల్లడించింది.పోలీసింగ్‌లో ఆధునిక సాంకేతికతను అందిపుచ్చుకోవడం, సైబర్ బాధితులకు వేగంగా అండగా నిలవడం వంటి నిరంతర చర్యలే తెలంగాణకు ఈ ఘనతను సాధించిపెట్టాయి.

## మళ్లీ పెరిగిన బంగారం ధర

- మొదటిపేజీ కొనసాగింపు..

అంతర్జాతీయ స్పాట్ మార్కెట్‌లో ఔన్స్ బంగా రం ధర 4,257 డాలర్ల వద్ద కొనసాగుతుండగా, వెండి ధర 61.83 డాలర్లు వద్ద ఉంది. పశ్చిమాసియాలో ఇరాన్, ఒమన్ దేశాల మధ్య చర్చలు సఫలమై, హర్మూజ్ జలసంధి తిరిగి ప్రారంభం కావచ్చనే అంచనాలతో ముడిచమురు ధరలు తగ్గుముఖం పట్టాయి. ఈ పరిణామం కూడా పసిడి మార్కెట్‌కు కలిసొచ్చింది. ప్రస్తుతం మదుపర్లు అంతర్జాతీయ ఆర్థిక గణాంకాలు, కరెన్సీ కదలికలు మరియు భౌగోళిక రాజకీయ పరిణామాలను నిశితంగా గమనిస్తున్నారు. మల్టీ కమోడిటీ ఎక్స్ఛేంజ్ (ఎంసీఎక్స్)లో అక్టోబర్ గోల్డ్ ఫ్యూచర్స్ ధర 10 గ్రాములకు రూ. 757 పెరిగి సుమారు రూ. 1.49 లక్షల వద్ద ట్రేడ్ అవుతోంది. అదేవిధంగా, సెప్టెంబర్ సిల్వర్ ఫ్యూచర్స్ కిలోకు రూ. 228 లాభపడి దాదాపు రూ. 2.27 లక్షలకు చేరింది. గడిచిన మూడు రోజుల్లోనే తులం బంగారంపై రూ. 6,000కు పైగా, కిలో వెండిపై సుమారు రూ. 11,000 మేర ధరలు పెరగడం గమనార్హం.

# ప్రపంచ తల్లిపాల వారోత్సవాల పోస్టర్ల ఆవిష్కరణ

**అంగన్‌వాడీ సేవలను మరింత విస్తరించాలి.. ఎమ్మెల్యే పంచకర్ల రమేష్ బాబు**

విశాఖపట్నం బ్యూరో
ఆగస్టు 06 న్యూస్ పేజ్



ప్రపంచ తల్లిపాల వారోత్సవాలు-2026 సందర్భంగా పెందుర్తి నియోజకవర్గం సుజాత నగర్ క్యాంపు కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో ఎమ్మెల్యే, జనసేన ఉమ్మడి విశాఖపట్నం రూరల్ జిల్లా అధ్యక్షుడు పంచకర్ల రమేష్ బాబు ప్రపంచ తల్లిపాల వారోత్సవాల పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, పుట్టిన వెంటనే శిశువుకు తల్లిపాలను ప్రారంభించి తొలి ఆరు నెలల పాటు తల్లిపాలు మాత్రమే ఇవ్వాలని, అనంతరం పోషకాహారంతో పాటు తల్లిపాలను కొనసాగించడం వల్ల శిశువుల ఆరోగ్యకరమైన ఎదుగుదలకు ఎంతో మేలు జరుగుతుందని తెలిపారు.గర్భిణులు,బాలింతల్లో తల్లిపాల ప్రాముఖ్యత పై విస్తృతంగా అవగాహన కల్పించాలని అంగన్‌వాడీ,ఆరోగ్యశాఖ సిబ్బందికి సూచించారు. కార్యక్రమంలో భాగంగా పెందుర్తి, సబ్బవరం, పరవాడ మండలాల అంగన్ వాడీ కేంద్రాలకు ఇండక్షన్ స్టవ్‌లు, అంగన్‌వాడీ కార్య కర్తలు, సహాయకులకు యూనిఫాం చీరలను అందజేశారు. ఎనిమిది నెలల చిన్నారులకు అన్నప్రాసన నిర్వహించడంతో పాటు ప్రీ-స్కూల్‌లో చేరిన చిన్నారులకు స్కూల్ బ్యాగులు, వాటర్ బాటిళ్లు, యూనిఫాం కిట్లను పంపిణీ చేశారు. అలాగే బేటీ బచావో - బేటీ పడావో కార్యక్రమంలో భాగంగా బాల్య వివాహాల నివా రణ, వ్యక్తిగత పరిశుభ్రతపై అవగాహన పోస్టర్లను విడుదల చేశారు. కార్యక్రమంలో ఎంపీపీ మాలతి నగేష్, బీజేపీ నియోజక వర్గ కన్వీనర్ గొర్లి రాము నాయు డు, పీఏసీఎస్ చైర్మన్ అయితే సింహాచలం, ఏఎంసీ వైస్ చైర్మన్ గోరపిల్లి సోమనాయుడు, బల్రెడ్డి అప్పారావు, బొడ్డపు శ్రీనివాసరావు, కొరుపోలు రామునాయుడు, కర్రి కనకరాజు, ఇందల రమణ, జగన్మోహన్ పాత్రుడు, మోటూరు సన్యాసినాయుడు, గొల్లవిల్లి రమణతో పాటు ఐసీడీఎస్ అధికారులు, అంగన్‌వాడీ కార్యకర్తలు, సహాయకులు పాల్గొన్నారు.

# 'డ్రాగన్' కోసం..

మ్యాన్ ఆఫ్ మాసెస్ ఎన్టీఆర్ హీరోగా ఇప్పుడు నటిస్తున్న సెన్సేషనల్ ప్రాజెక్ట్ నే 'డ్రాగన్'. దర్శకుడు ప్రశాంత్ నీల్ తెరకెక్కిస్తున్న ఈ క్రేజీ ప్రాజెక్ట్ షూట్ లో తారక్ కి ఇటీవల చిన్న గాయం అయ్యి కొన్ని వారాల పాటుగా రెస్ట్ తీసుకోనున్న సంగతి అందరికీ తెలిసిందే. ఈ సమయంలో దర్శకుడు ప్రశాంత్ నీల్ తారక్ లేని సన్నివేశాలు అన్నీ తెరకెక్కించే పనిలో ఉన్నారని టాక్ వచ్చింది. అయితే హీరో రెస్ట్ లో ఉంటే మరో హీరో ఇప్పుడు షూట్ కోసం ల్యాండ్ అయినట్టు తెలుస్తుంది. అదేంటి ఎలా అనుకుంటున్నారా? డ్రాగన్ గ్లింప్స్ లో తారక్ సహా అందరినీ విలన్స్ గా పరిచయం చేసి వాళ్ళని ఆపడానికి వచ్చే హీరోస్ లో ఒకరిగా బాలీవుడ్ నటుడు అనీల్ కపూర్ ని పవర్ఫుల్ గా ప్రెజెంట్ చేసిన సంగతి తెలిసిందేగా.. ఇప్పుడు ఈ నటుడు డ్రాగన్ షూట్ కోసం హైదరాబాద్ లో ల్యాండ్ అయ్యారు. ప్రస్తుతం రామోజీ ఫిలిం సిటీలో జరుగుతున్న షూట్ కి తాను హాజరు కానున్నట్టు టాక్.
ఇక ఈ భారీ చిత్రానికి రవి బస్రూర్ సంగీతం అందిస్తుండగా మైత్రి మూవీ మేకర్స్, ఎన్టీఆర్ ఆర్ట్స్ సంయుక్తంగా నిర్మాణం వహిస్తున్న సంగతి తెలిసిందే.



# శ్రీలీలకు క్రేజీ ఛాన్స్..?

వరుస సినిమాలతో అలరిస్తున్నప్పటికీ సరైన హిట్ సాధించలేక నిరాశలో ఉన్న బ్యూటీ శ్రీలీలకు ఒక క్రేజీ ఆఫర్ తగిలినట్లు వార్తలు వస్తున్నాయి. కమల్ హాసన్ నిర్మాణంలో, సూపర్‌స్టార్ రజనీకాంత్ -- దర్శకుడు అశ్విత్ మరిముత్తు కాంబినేషన్‌లో రాబోతున్న 'ధర్మన్' చిత్రంలో ఆమెను హీరోయిన్‌గా ఎంపిక చేసినట్లు కోలీవుడ్ వర్గాల్లో ప్రచారం జరుగుతోంది. తెలుగులో వరుస ఫ్లాప్‌ల వల్ల కాస్త నెమ్మదించిన శ్రీలీల కెరీర్‌కు ఈ ప్రాజెక్ట్ చాలా కీలకం కానుంది. రజనీకాంత్ చిత్రంలో నటించే అవకాశం దక్కితే, అది ఆమె కోలీవుడ్‌తో పాటు రాబోయే బాలీవుడ్ ఎంట్రీకి కూడా పెద్ద ప్లస్ పాయింట్ అవుతుందని భావిస్తున్నారు. ఈ కాంబినేషన్‌పై త్వరలోనే అధికారిక ప్రకటన వచ్చే అవకాశముంది.

## సమస్యల పరిష్కారానికి నిధులు ఇవ్వండి

**కమ్మ కార్పొరేషన్ చైర్మన్ బండి రమేష్**



బాలానగర్(మేడ్చల్), ఆగస్టు 6(న్యూస్ పేజ్): కూకట్పల్లి నియోజకవర్గంలోని పలు సమస్యలు, అభివృద్ధి పనులపై సైబరాబాద్ మున్సిపల్ కమిషనర్ సృజనని కలిసి వినతిపత్రం అందించిన కూకట్‌పల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జ్ బండి రమేష్. చాలాకాలంగా మూసాపేట్ వై జంక్షన్ ఫ్లైఓవర్ సమస్యలున్నాయని,మూసాపేట్ రోడ్ వైండింగ్,లేక్ వ్యూ, బాలానగర్ నాలాలు, సిల్ట్ పనులు పెండింగ్‌లో ఉన్నాయని కమిషనర్ దృష్టికి తీసుకువచ్చారు, చాలా కాలనీల్లో రోడ్లు పాడైపోయి ప్రజలకు ఇబ్బందులు కలుగుతున్న విషయం పరిశీలనలో తేలిందని, పార్కుల అభివృద్ధిపై కూడా దృష్టి పెట్టి తగిన నిధులు మంజూరు చేసి,పనులు వేగవంతం చేయాలని విజ్ఞప్తి చేశారు. రమేష్ విన్నపంపై సానుకూలంగా స్పందించిన కమిషనర్ సృజన, వీలైనంత త్వరలో నిధులు కేటాయించి పనులు పూర్తి చేయటానికి కృషి చేస్తామని హామీ ఇచ్చారు.

## పారిశుధ్య కార్మికులకు.. రూ.1 కోటి ఇన్సూరెన్స్ చేయించండి

**సిఎంసి కమిషనర్‌ను ఆదేశించిన ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మన్**




బాలానగర్(మేడ్చల్), ఆగస్టు 6(న్యూస్‌పేజ్):

సైబారాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయంలో సమీక్షా సమావేశం నిర్వహించిన రాష్ట్ర ఎస్సి ఎస్టి కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య. పారిశుద్ధ కార్మికులకు, అవుట్ సోర్సింగ్ కార్మికులకు కోటి రూపాయల ఇన్సూరెన్స్ ఇవ్వాలని కోరిన ఎస్సీ ఎస్టీ కమిషన్. ఆర్ఓఆర్‌ను ఇంప్లిమెంటేషన్ చేయాలనీ దీని విషయంలో నిర్లక్ష్యం చేయరాదనీ అధికారులను ఆదేశించిన కమిషన్. 60 సంవత్సరాలు నిండిన కార్మికుల కుటంబ సభ్యులలో ఒక్కరికి ఉద్యోగం కలిపించాలని అదేసించిన కమిషన్. సరైన సమయం లో కార్మికులకు జీతాలు ఇవ్వాలని కోరిన తెలంగాణ రాష్ట్ర ఎస్సి ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య కమిషన్ సభ్యులు రేణి కుంట్ల ప్రవీణ్, కొంకటి లక్ష్మీనారాయణ , కురుసం నీలాదేవి, జిల్లా శంకర్ రాంబాబు నాయక్, సైబారాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ సృజన. వీరితో పాటు జోనల్ కమిషనర్ కూకట్ పల్లి మయాంక్ సింగ్, శేరిలింగంపల్లి జోనల్ కమిషనర్ నారాయణ, కుత్బుల్లాపూర్ జోనల్ కమిషనర్ ముకేశ్ కుమార్, అడిషనల్ హెల్త్, సానిటేషన్ వేణుగోపాల్, స్పోర్ట్స్ శ్రీమతి సుభద్ర దేవి, వెంకన్న , శ్రీలక్ష్మి, శ్రీనివాస్ రెడ్డి, గోపాల్ ,పూజిర , శ్రీనివాస్, శ్రీలక్ష్మి తదితర ఉన్నత అధికారులు పాల్గొన్నారు. వీధి వ్యాపారం గుర్తింపు కార్డులు ఇవ్వాలి, సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని వీధి వ్యాపారులకు గుర్తింపు కార్డులు జారీ చేసి రుణాలు మంజూరు చేయాలని దళిత బహుజన ఫ్రంట్ జాతీయ కార్యదర్శి పి శంకర్ కమిషన్ చైర్మన్, కార్పొరేషన్ కమిషనర్‌కు సమావేశంలో విన్నవించగా కమిషనర్ స్పందిస్తూ మీరు వ్యాపారులందరికి గుర్తింపు కార్డులు జారీచేసి ఫుట్పాత్ పైన కాకుండా వెండింగ్ జోన్ ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు. దళితుల స్మశాన వాటికలలు అన్యాక్రాంతం కాకుండా చూడాలని కోరారు. ఎస్సీ ఎస్టీ కాలనీలో కనీస వసతులను కల్పించాలని, స్వచ్ఛ కార్మికులకు కేంద్ర ప్రభుత్వం జారీ చేస్తున్న నమస్తే కార్డులను ఎన్రోల్మెంట్ చేయాలని, ఇంటి స్థలాలను కేటాయించాలని ఎస్సీ ఎస్టీ సబ్ ప్లాన్ నిధులను సక్రమంగా చేయాలని డిబిఎఫ్ శంకర్ సమావేశంలో చర్చించారు అధికారులు సానుకూలంగా స్పందించారు.

## నవభారత్ స్కూల్ 1996 బ్యాచ్ పూర్వ విద్యార్థుల గెట్ టుగెదర్

బాలానగర్(మేడ్చల్), ఆగస్టు 6(న్యూస్ పేజ్): బాలానగర్ డివిజన్ బిఆర్ఎస్ పార్టీ ప్రధాన కార్యదర్శి మహమ్మద్ ఖాజా 1996 బ్యాచ్ శోభనాకాలనిలోని నవభారత్ స్కూల్ పూర్వ విద్యార్థుల స్నేహితులతో కలిసి ఆత్మీయంగా గెట్ టుగెదర్ కార్యక్రమాన్ని బాలానగర్‌లో నిర్వహించారు. చిన్ననాటి జ్ఞాపకాలను నెమరు వేసుకుంటూ, పాత స్నేహితులందరూ ఒకచోట చేరి ఆనందంగా గడిపిన ఈ ఆత్మీయ కలయిక ఎంతో సంతోషాన్ని కలిగించింది. స్నేహం ఎప్పటికీ చిరస్మరణీయ, జ్ఞాపకాలు ఎప్పటికీ మధురమే.

## సీఎం సహాయనిధి అందించిన కూటమి ప్రభుత్వానికి లబ్ధిదారుడి కృతజ్ఞతలు



అనకాపల్లి బ్యూరో ఆగష్టు 06 న్యూస్ పేజ్
పరవాడ: కలపాక గ్రామానికి చెందిన వి. నర్సింగరావుకు వైద్య చికిత్స నిమిత్తం ముఖ్యమంత్రి సహాయనిధి (సీఎంఆర్ఎఫ్) ద్వారా ఆర్థిక సహాయం అందింది. పెందుర్తి ఎమ్మెల్యే పంచకర్ల రమేష్ బాబు చేతుల మీదుగా చెక్కును అందుకున్నారు. ఈ సందర్భంగా వి. నర్సింగరావు మాట్లాడుతూ, పేదలకు అండగా నిలుస్తున్న కూటమి ప్రభుత్వానికి, ఎమ్మెల్యే పంచకర్ల రమేష్ బాబుకు కృతజ్ఞతలు తెలిపారు. తన సమస్యను ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లి సీఎం సహాయనిధి మంజూరుకు కృషి చేసిన స్థానిక నాయకులు నగిరెడ్డి చిన్నారావుకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

## తెలంగాణ సాంస్కృతి వైభవానికి ప్రతీక బోనాలు

**కూకట్పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు**




బాలానగర్(మేడ్చల్), ఆగస్టు 6(న్యూస్ పేజ్):

బోనాల సందర్భంగా కూకట్పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు నియోజక వర్గంలోని బాలాజీనగర్ డివిజన్‌లో అమ్మవారి దేవాలయాలను దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అమ్మవారి దయతో ప్రజలంతా ఆయురారోగ్యాలతో పాడి పంటలతో సుభిక్షంగా జీవించాలని విద్యార్థులు తమ అనుకున్న లక్ష్యాలను చేరు కోవాలని ఆకాంక్షించారు. తెలంగాణ సాంస్కృతిక వైభవానికి ప్రతీక బోనాలు వెనక ఎంతో చరిత్రతో పాటు ఆరోగ్య పరిరక్షణ అంశాలు కూడా దాగి ఉన్నాయని ఈ కాలంలో వచ్చే బ్యాక్టీరియా, వైరస్ వల్ల మనం అమ్మవారికి సమర్పించే పసుపు,కుంకుమ ధూప దీప నైవేద్యాలకు అవి నశించిపోతాయని.. అంతేకాకుండా మన ఆరోగ్యాన్ని కాపాడుకునే విలువైన పోషక ఆహారం కూడా ఎంతో ముఖ్యమని ప్రతి ఒక్కరు కూడా మారుతున్న కాలానికి అనుగుణంగా ఆహార విషయంలో సరైన నియ మాలు పాటిస్తే ప్రతినిత్యం ఆరోగ్యంగా ఉంటూ మనం అనుకున్న లక్ష్యాల ను చేరుకోవచ్చని పిలుపునిచ్చారు.

# మహిళల ఆసియా కప్ 2026 షెడ్యూల్ విడుదల

**సెప్టెంబర్ 5న భారత్ వర్సెస్ పాకిస్థాన్ మ్యాచ్.. టీ20 ఫార్మాట్‌లో జరగనున్న టోర్నీ**



*మహిళల ఆసియా కప్ 2026 షెడ్యూల్‌ను ఏషియన్ క్రికెట్ కౌన్సిల్ (ఏసీసీ) అధికారికంగా గురువారం (ఆగస్టు 6, 2026) విడుదల చేసింది. ఈ టోర్నమెంట్‌లో అత్యంత ఉత్కంఠరేపే భారత్, పాకిస్థాన్ మ్యాచ్ సెప్టెంబర్ 5న దుబాయ్ ఇంటర్నేషనల్ క్రికెట్ స్టేడియం వేదికగా జరగనుంది. ఆగస్టు 28 నుంచి ప్రారంభం కానున్న ఈ టీ20 ఫార్మాట్ టోర్నీలో మొత్తం 8 జట్లు పాల్గొంటున్నాయి. వాటిని రెండు గ్రూపులుగా విభజించారు. సెప్టెంబర్ 13న ఫైనల్ పోరు జరగనుంది.*

హైదరాబాద్ బ్యూరో, న్యూస్‌పేజ్ :

భారత్, పాకిస్థాన్ క్రికెట్ మ్యాచ్ అంటే ఎంత క్రేజ్ ఉంటుందో ప్రత్యేకంగా చెప్పాల్సిన పని లేదు. ఇరు దేశాల మధ్య ద్వైపాక్షిక సంబంధాలు దెబ్బ తినడంతో కేవలం ఐసీసీ టోర్నీలు, ఆసియాకప్‌లో మాత్రమే భారత్, పాక్ తలపడుతున్నాయి. అయితే తాజాగా మరోసారి దాయాదుల పోరుకు సంబంధించిన షెడ్యూల్ విడుదలైంది. మహిళల ఆసియా కప్ 2026 షెడ్యూల్‌ను ఏషియన్ క్రికెట్ కౌన్సిల్ (ఏసీసీ) గురువారం ప్రకటించింది. పొట్టి ఫార్మాట్‌లో జరగనున్న ఈ టోర్నమెంట్‌లో ప్రతిష్టాత్మక భారత్, పాకిస్థాన్ లీగ్ మ్యాచ్ సెప్టెంబర్ 5న దుబాయ్ ఇంటర్నేషనల్ క్రికెట్ స్టేడియంలో జరగనుంది. క్రికెట్ అభిమానులకు సరికొత్త వినోదాన్ని అందించేందుకు ఈ హైవోల్టేజ్ సమరానికి దుబాయ్ వేదిక కానుంది. ఈ టోర్నమెంట్ ఆగస్టు 28న ప్రారంభమై సెప్టెంబర్ 13 వరకు సాగనుంది. టోర్నీ తొలి మ్యాచ్‌లో థాయిలాండ్, హాంకాంగ్ చైనా జట్లు తలపడనున్నాయి. ఈ టోర్నమెంట్‌లో మొత్తం ఎనిమిది జట్లను రెండు గ్రూప్‌లుగా విభజించారు. గ్రూప్–ఎ లో భారత్, పాకిస్థాన్‌లతో పాటు థాయి లాండ్, హాంకాంగ్ చైనా జట్లు చోటు దక్కించుకున్నాయి. గ్రూప్–బిలో ఆతిథ్య శ్రీలంక, బంగ్లాదేశ్, యూఏఈ, ఇండోనేషియా జట్లు పోటీపడనున్నాయి. భారత జట్టు తన ఆసియా కప్ ప్రచారాన్ని ఆగస్టు 30న థాయిలాండ్‌తో జరిగే మ్యాచ్ ద్వారా ప్రారంభించనుంది. ఆ తర్వాత సెప్టెంబర్ 3న హాంగ్‌కాంగ్‌తో, సెప్టెంబర్ 5న చిరకాల ప్రత్యర్థి పాకిస్థాన్‌తో తలపడనుంది. ప్రతీ గ్రూప్ నుంచి అగ్రస్థానంలో నిలిచిన రెండు జట్లు సెమీఫైనల్స్‌కు అర్హత సాధిస్తాయి. సెమీఫైనల్ మ్యాచ్‌లు సెప్టెంబర్ 10, 11 తేదీలలో జరగనున్నాయి. ఈ టోర్నీకి సంబంధించిన విశేషమేమిటంటే.. మ్యాచ్‌లన్నీ దుబాయ్ ఇంటర్నేషనల్ క్రికెట్ స్టేడియంలోనే జరగనున్నాయి. మహిళల ఆసియాకప్ ఇప్పటివరకు 9 సార్లు జరిగింది. ఇందులో టీమిండియాదే ఆధిపత్యం. భారత మహిళలు ఏకంగా ఏడుసార్లు టైటిల్ సాధించారు. బంగ్లాదేశ్, శ్రీలంక ఒక్కోసారి టైటిల్ నెగ్గాయి. పాకిస్థాన్ మాత్రం ఒక్కసారి కూడా విజేతగా నిలవలేకపోయింది. ఆ జట్టు రెండుసార్లు భారత్ చేతిలో ఫైనల్‌లో పరాజయం పాలైంది.

Edited, printed, Published & Owned by RAJKUMAR KANDIKONDA, Printed at Uma Shankar Offset Printers, Radhika Theater lane, Girmajipet, Warangal Dist. Telangana State -506002 Published at #28-5-278, Loyola Colony, pegadapally, Reddypuram X Road, Hanamkonda, Warangal- 506001.